“ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జుహ్ర్ సలాహ్ కు ముందు నాలుగు (రకాతులు), మరియు ఫజ్ర్ సలాహ్’కు ముందు రెండు రకాతులు నమాజు ఆచరించడాన్ని ఎన్నడూ విడిచి పెట్టలేదు.”

విశ్వాసుల మాతృమూర్తి ఆయిషా (రదియల్లాహు అన్హా) ఉల్లేఖనం : “ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జుహ్ర్ సలాహ్ కు ముందు నాలుగు (రకాతులు), మరియు ఫజ్ర్ సలాహ్’కు ముందు రెండు రకాతులు నమాజు ఆచరించడాన్ని ఎన్నడూ విడిచి పెట్టలేదు.” [ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ నమోదు చేసినారు:]

ఈ హదీథులో ఆయిషా (రదియల్లాహు అన్హా): తన ఇంటిలో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం స్వచ్ఛందంగా ఆచరించవలసిన నమాజులను ఎన్నడూ విడిచి పెట్టలేదని, ఆయన నిరంతరం వాటిని ఆచరించేవారని తెలియ జేస్తున్నారు; జుహ్ర్ సలాహ్ కు ముందు రెండు-రెండు రకాతులుగా నాలుగు రకాతుల సున్నత్ సలాహ్, మరియు ఫజ్ర్ సలాహ్ కు ముందు రెండు రకాతుల సున్నత్ సలాహ్ నిరంతరం ఆచరించేవారని తెలియజేస్తున్నారు.

http://www.sunnah.global/hadeeth/te/show/11249